ఆరోగ్యంతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలి

సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 3,ప్రభాతవార్త : ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించిన సీఎం కప్ 2కె రన్ ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. 2కె రన్ సంగారెడ్డి ఐబి నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఉత్సాహపూర్వకంగా సాగింది. ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజలలో సామాజిక ఉత్తేజాన్ని కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఆరోగ్యంతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవడం ప్రస్తుత తరుణంలో అత్యంత అవసరం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ మనోజ్, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసీం బేగ్, తహసీల్దార్ దేవదాస్, టీజీఐఐజేసీ చైర్మన్ ఎం.డి.జావీద్ ఆలీ, ఇతర అధికారులు, వివిధ యువజన సంఘాలు, విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ

సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబరు 3,ప్రభాతవార్త : పేదల కోసం వాసవి మా ఇల్లు చేస్తున్న సేవలు అభినందనీయమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి అన్నారు. వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో 1100 మంది వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని అన్నారు వాసవి మా ఇల్లు సేవలను కొనియాడారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ వసతి విద్యార్థుల కోసం వాసవి మా ఇల్లు సంస్థ ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ వాసవి మా ఇల్లు చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడు పాండురంగం, కార్యదర్శి మదన్మోహన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్‌కుమార్, కౌన్సిలర్ నాగరాజు, టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

ఆర్ఆర్ఆర్‌కు భూములివ్వడానికి ముందుకు రావడం
అభినందనీయం : కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గ గుండా రీజనల్ రింగ్ రోడ్డు వెళ్తున్న దున ఈ ప్రాంత అభివృద్ధికి భూమిని ఇవ్వడానికి రైతులు ముందుకు రావడం అభినందనీయమని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాలో రీజనల్ రింగ్ రోడ్డు వల్ల భూమి కోల్పోతున్న ఆయా గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయా గ్రామాల్లో భూమి వ్యాల్యూస్ మీరు తెలిపిన వాటిని పూర్తిగా నోట్ చేసుకుని రాష్ట్రస్థాయి అధికారులకు పంపించి అందరికీ న్యాయం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌పై అధికారులతో చర్చిస్తానని తెలిపారు. కాగా భూమే ఆధారంగా వ్యవసాయమే బతుకుదెరువుగా జీవనం సాగిస్తున్నా మని అలాంటి భూమిని రీజినల్ రింగ్ రోడ్డుకు ఇవ్వకోవడం బాధగా ఉందని రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూమి ఇవ్వడానికి సిద్ధంగానే ఉన్నామని నష్టపరిహార విషయంలో ప్రత్యేక దృష్టి చూపించి బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న ధరను ఆయా గ్రామాల వారిగా తెలుపుతూ దానికనుగుణంగా తగినంత మొత్తంలో నష్ట పరిహారం లేదా ల్యాండ్ పూలింగ్‌లో మాదిరి అక్కడే రోడ్డు వెంబడి కొంత స్థలం ఆయన ఇప్పించగలరని రైతులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రశంసాపత్రాలు అందజేసిన కలెక్టర్

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న స్వప్న

చిన్నశంకరంపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: మెదక్‌లో మంగళవారం నిర్వహించిన వికలాంగుల దినోత్సవంలో చిన్నశంకరంపేట ఏపీవో, ఈసీ సంపత్‌కుమార్, ఆపరేటర్ స్వప్న, సూరారం ఎఫ్ఏ రామకృష్ణారెడ్డి, సూరారం పీఎస్ నాంపల్లిలు కూలీలకు ఉపాధిహామీ పని దినాలను కల్పించినందుకు జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

ఇతర రాష్ట్రాల వాహనాలపై చర్యలు తీసుకోవాలి

ఆర్టీఏ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఇతర రాష్ట్రాలకు చెందిన ఓన్ ప్లేట్ వాహనాలు సంగారెడ్డి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పలువురు రాజకీయ నాయకుల అండదండలతో స్థానిక డ్రైవర్ల పుట్టగొట్టడం సరైంది కాదని వెంటనే ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆర్టీఏ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి అనంతరం ఆర్టీఏ అరుణకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు మహబూబ్‌ఖాన్, డ్రైవర్ యూనియన్ నాయకులు ముక్రమ్ ఆశి రెడ్డి బాబన్న అశోక్ ఖదీర్ పటేల్ దాస్ వెంకట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడిగా రమణచారి

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 3, ప్రభాతవార్త: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీగా ఎస్‌బి రమణాచారి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అర్హులైన వారికి అందించేలా కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడి ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పని చేసిన శ్రీరాంరెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు రావడంతో ఆయనను సొంతశాఖకు బదిలీ చేసినట్లు తెలుస్తుంది.

దివ్యాంగులపట్ల వివక్ష సరికాదు : తహసీల్దార్

కొండపాక, డిసెంబరు 3, ప్రభాతవార్త : దివ్యాంగులపై వివక్ష చూపడం సరైంది కాదని తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం అంర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంఈఒ బి. సత్తయ్య అధ్వర్యంలో కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల కార్యక్రమాలతో పాటు దివా ్యంగులకు క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో స్పెషల్ టిచర్ ప్రశాంత్, ప్రియాంక చోప్రా, ఎఎంఒ భాస్కర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో నకిలీ వైద్యులపై కేసులు

చేర్యాలలో ఇద్దరు, మద్దూరులో ఒకరిపై నమోదు

చేర్యాల, డిసెంబరు 3,ప్రభాతవార్త : చేర్యాలలో అర్హతకు మించి వైద్యం చేస్తున్నవారిపై కేసులు నమోదవుతున్నట్లు టీజీఎంసి మెంబర్ డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు.మంగళవారం తెలంగాణ వైద్య మండలి సభ్యులు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ ఎథిక్స్ కమిటి మెంబర్ ఆధ్వర్యంలోని యాంటీక్వేకరి బృందం చేర్యాల పట్టణంలోని పలు ప్రయివేటు ఆసుపత్రులతోపాటు ఆర్ఎంపి నకిలీ వైద్యుల క్లినిక్‌లపై తనఖీలు నిర్వహించారు. ప్రథమ చికిత్స మాటున పరిమితికి మించి వైద్యం చేస్తున్న రామచంద్రం, భాస్కర్, మద్దూరు మండలంలోని శ్రీశైలం క్లినిక్‌లలో ఆంటీబయాటికులు స్టెరాయిడ్లు ఇస్తున్నారని గురి ్తంచామని,ఎన్ఎంసి చట్టం34,54 ప్రకారం వీరిపై కేసులు నమోదు అవుతాయన్నారు. విద్యార్హత లేకున్నా అల్లోపతి వైద్యం చేసినందుకు శిక్ష తప్పదన్నారు. తెలంగాణ వైద్య మండలి 30 బృందాలు రాష్ట్ర మంతట ప్రతి గ్రామంలో ఈ తనిఖీలు కొనసాగుతాయని ఎలాంటి అర్హత లేకుండా వైద్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లు వారు హెచ్చరించారు. ఆయనతో హెచ్ఆర్‌డిఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ గౌతమ్ యాంటీ క్వేకరి బృందం పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 3 ప్రభాతవార్త: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావు, డీడబ్ల్యూవో స్వరూప, డీపీ ఆర్‌వో రామచంద్ర రాజులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు.. అదృష్టం అని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం–2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21కి పెంపు చేసినట్లు వివరించారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతోపాటు మెదక్, నర్సాపూర్ బస్‌స్టాండ్‌లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.కలెక్టర్ కార్యాలయంలో గ్రౌండ్ ఫ్లోర్‌లోని బి32 ఆఫీసులో దివ్యాంగులకు, వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో వారికి ఉన్న రిజర్వేషన్ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంపీడీవో, ఎంఆర్‌వో కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం, సమాన అవకాశాలు కల్పించేలా వారికి ఉన్న చట్టాలకు అతీతంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని చెప్పారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసా పత్రాలతో పాటు కండువాలతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఉత్తమ సేవలు అందిస్తున్న పంచాయతీ సెక్రటరీలకు ప్రశంసా పత్రాల అందించారు. మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇన్‌ఛార్జి శ్రీకాంత్, సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్స్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు బహుమతులను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, చిత్రంలో సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, అదనపు ఎస్పీ మహేందర్

సిఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 3 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మంగళవారం మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్‌ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 2కే రన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని, ఈ నెల 7, 8వ తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత కల్పిస్తుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధికారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు. 2కే రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానులు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

2కే రన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ నగేష్, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తదితరులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

విద్యార్థులతోకలిసి భోజనంచేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల(బాలికలు) మంగళవారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని భోజనశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు. శుభ్రతను పాటించాలన్నారు. పిల్లల ఆహార విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

వెల్దుర్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెల్దుర్తిలోని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు భాగంగా విద్యార్థులకు కోకో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు, అధ్యాపకులు శ్యామ్, స్వామి, నాందేవ్, రసజ్ఞ, నాన్ టీచింగ్ సిబ్బంది అక్బర్, సంజీవ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో శరవేగంగా సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

రూ.4 వందల 49 కోట్ల చెల్లింపులకుగానూ రూ.3 వందల 79 కోట్లు రైతుల ఖాతాలో జమ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు శరవేగంగా సాగుతుండడంతో కొనుగోళ్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుంటుంది. జిల్లాలో 4 లక్షల 3 వేల 167 మెట్రిక్ టన్నుల దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలు చేయడానికి సివిల్ సప్లై అధికారులు ఐకెపి, పిఎసిఎస్, మార్కెట్ కమిటీ, మెప్మా ద్వారా 486 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో దొడ్డ రకం వరి ధాన్యం కొనుగోలు చేయడానికి 419, సన్నరకం వరి ధాన్యం కొనుగోలు చేయడానికి 67 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో గత నెలలో ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు శరవేగంగా సాగుతుండడంతో కొనుగోళ్ళ ప్రక్రియ దాదాపు 75 శాతం వరకు పూర్తి చేశారు. దొడ్డు రకం ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ గ్రేడ్ రూ.2300 చొప్పున ప్రభుత్వ చెల్లిస్తుంది. అలాగే సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ అదనంగా చెల్లిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలును త్వరగా పూర్తి చేయడానికి సివిల్ సప్లై జిల్లా అధికారి తనూజ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపించడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లాలో సివిల్ సప్లై సెక్రెటరీ డిఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి,సివిల్ సప్లై అధికారి తనూజతో కలిసి పర్యటించి వరి ధాన్యాం కొనుగోలు తీరును పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని జిల్లాలో కొనుగోళ్ల తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సివిల్‌సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్

43 వేల 167 మంది రైతుల నుంచి 1,93, 377 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలో ఇప్పటివరకు 486 కొనుగోలు కేంద్రాల ద్వారా 43,167 మంది రైతుల నుంచి దొడ్డు, సన్నరకం 1,93,377 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. రూ. 4 వందల 49 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.3 వందల 79 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశారు. మిగితా వరి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయడానికి సివిల్ సప్లై అధికారులు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్ పోటీలు

-జిల్లా యువజన, క్రీడల నిర్వహణ అధికారి దామోదర్‌రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 3 ప్రభాతవార్త: గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సిఎం కప్–2024 పేరుతో క్రీడాకారులకు పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల నిర్వహణ అధికారి దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. సిఎం కప్ క్రీడా పోటీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు గ్రామీణస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం కప్–2024 పేరుతో పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలు గ్రామ పంచాయతీ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుంది. గ్రామపంచాయతీ స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 7,8వ తేదీలలో 1. అథ్లెటిక్స్, 2. ఫుట్‌బాల్, 3. కబడ్డీ, 4.కోకో, 5. వాలీబాల్, 6. యోగా క్రీడలలో పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి గ్రామ పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో మెరిట్, పార్టీసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేస్తారు. మండల/మున్సిపాలిటీ స్థాయిలో డిసెంబర్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించి ఇందులో గెలుపొందిన వారికి మండలస్థాయి కమిటీ ఆధ్వర్యంలో మెరిట్, పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేస్తారు. మండల/మున్సిపాలిటీ స్థాయిలో ఎంపికైన క్రీడాకారుల వివరాలను ఈ నెల 12వ తేదీన సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు. మండల స్థాయి కమిటీలో 1. మండల స్పెషల్ ఆఫీసర్, చైర్మన్‌గా 2. ఎంపీడీవో కన్వీనర్‌గా 4. ఎంఆర్‌వో, 5. ఎంఈవో/గెజిటెడ్ హెడ్‌మాస్టర్ 6. సబ్ ఇన్‌స్పెక్టర్ పోలీస్, 7. ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ 8. సీనియర్ ప్లేయర్ సభ్యులుగా ఉంటారన్నారు. మున్సిపాలిటీ స్థాయి కమిటీలో 1. మున్సిపల్ చైర్మన్, చైర్మన్‌గా 2. మున్సిపల్ కమిషనర్ కన్వీనర్‌గా 4. ఎంఆర్‌వో, 5. ఎంఈవో/గెజిటెడ్ హెడ్‌మాస్టర్ 6. సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ డిపార్ట్మెంట్, 7. ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, 8. సీనియర్ ప్లేయర్ సభ్యులుగా ఉంటారని చెప్పారు. మండల/మున్సిపాలిటీ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు డిసెంబర్ 16 నుండి 21వ తేదీ వరకు మెదక్‌లో జిల్లా స్థాయి క్రీడలు పోటీలు 10 విభాగాలలో 1. అథ్లెటిక్స్, 2. బ్యాడ్మింటన్, 3.బాస్కెట్ బాల్, 4. కబడ్డీ, 5. ఖోఖో, 6. వాలీబాల్, 7. ఫుట్‌బాల్, 8. హ్యాండ్ బాల్, 9. యోగా, 10. చెస్ క్రీడలలో పోటీలు నిర్వహించబడునని వివరించారు. జిల్లా స్థాయి కమిటీ 1. జిల్లా కలెక్టర్, చైర్మన్‌గా, 2. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వైస్ చైర్మన్‌గా, 3. అడిషనల్ కలెక్టర్, కో వైస్ చైర్మన్, 4. డివైఎస్‌వో, కన్వీనర్‌గా, 5. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్/కార్యదర్శి, మెంబర్‌గా, 6. జిల్లా విద్యాధికారి మెంబర్‌గా, 7. జనరల్ మేనేజర్, ఇండస్ట్రీస్ మెంబర్‌గా, 8. మున్సిపల్ కమిషనర్ మెంబర్‌గా 9. సంబంధిత క్రీడ జిల్లా ప్రెసిడెంట్/కార్యదర్శి, 10. ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెంబర్‌గా ఉంటారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారికి మెరిట్ సర్టిఫికెట్స్‌తోపాటు పాల్గొన్న క్రీడాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందిస్తామని చెప్పారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 27వ తేదీనుండి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పంపిస్తామన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో టీమ్ గేమ్‌లో గెలుపొందిన మొదటి విజేతకు లక్ష రూపాయలు, రెండవ విజేతకు 75 వేల రూపాయలు, మూడవ విజేతకు 50 వేల రూపాయలు నగదు అందజేస్తారు. అలాగే వ్యక్తిగత క్రీడాంశంలో మొదటి విజేతకు 20 వేల రూపాయలు, రెండవ విజేతకు 15 వేల రూపాయలు, మూడవ విజేతకు 10 వేల రూపాయలు నగదు రూపంలో సీఎం కప్–2024తో పాటుగా అందజేస్తారు. కావున ఆసక్తి గల యువ క్రీడాకారులు సంబంధిత క్రీడలలో పాల్గొనాలని, గ్రామ పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు వయసు ధృవీకరణ పత్రము లేదా 10వ తరగతి మెమో, అధార్ కార్డును తప్పని సరిగా వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, సంబంధిత అధికారులకు సమర్పించాలని వివరించారు.

సిరి ఆసుపత్రిలో అరుదైన చికిత్స

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 3, ప్రభాతవార్త :

సిద్దిపేట పట్టణంలోని సిరి పిల్లల ఆసుపత్రిలో ఓ శిశువుకు అరుదైన చికిత్స మంగళవారం విజయవంతంగా పూర్తిచేశారు.నెలలు నిండని శిశువుకు డుయోడెనాల్ అట్రేసియా అనే పిడియాట్రిక్ సర్జరీ చేశారు. వైద్యులు కేవలం 1.4 కిలోల బరువున్న నెలలు నిండకముందే పుట్టిన ఓ చిన్నారికి అత్యంత సంక్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేశామని అసుపత్రి వైద్యులు డాక్టర్ విక్రమ్, డాక్టర్ సాయిరాం,డాక్టర్ రమేష్‌నాయక్‌లు వెల్లిండించారు. 31 వారల గర్భంతోనే పుట్టి కేవలం 1.4 కిలోల బరువు మాత్రమే ఉండటం, నెలలు నిండకముందే పుట్టడంతో ఇలాంటి పిల్లలకు సర్జరీ చేయడం చాలా కష్టమని కానీ తమ వైద్య బృందం ఎంతో శ్రమించి ఈ సర్జరీ నిర్వహించనట్లు తెలిపారు. సర్జరీలో అసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్రాన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎండు గంజాయి నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

ఎండు గంజాయి పట్టివేత

చిన్నశంకరంపేట, డిసెంబరు 3,ప్రభాతవార్త: మండలపరిధిలో గంజాయి రవాణా ఆగడం లేదు. చిన్నశంకరంపేట పట్టణ పరిధిలోని పారిశ్రామికవాడలో ఎండు గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణ శివారులోని పద్మనాభ స్వామి గుట్ట వద్ద ఓ వ్యక్తి ఎండు గంజాయిని అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం రాగా.. ఎస్ఐ నారాయణగౌడ్ తన సిబ్బందితో అక్కడి వెళ్లి పరిశీలించగా ఓ వ్యక్తి బ్యాగు వేసుకొని అనుమానస్పదంగా తిరుగుతూ కనిపించాడు. బ్యాగును పరిశీలించగా అందులో 512 గ్రాముల ఎండు గంజాయి లభించింది. బిహార్ రాష్ట్రం, చాప్రా సారన్ జిల్లా, భగవాన్‌కు చెందిన సూరజ్ కుమార్ స్థానికంగా ఉన్న ఓ స్టీల్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. పరిశ్రమలో వచ్చిన డబ్బులు మద్యానికి ఇతర ఖర్చులకు సరిపోకపోకవడంతో సులువుగా డబ్బులు సంపాదించాలని గంజాయిని అమ్ముతున్నట్లు ఆయన తెలిపారు. రెండు నెలల క్రితం బీహర్ నుండి తెచ్చిన ఎండు గంజాయిని కొంత తాను త్రాగడానికి ఉంచుకొని మిగిలింది అమ్ముతుండేవాడు. అతని నుండి ఎండు గంజాయిని తీసుకున్న వ్యక్తుల వివరాలను సేకరించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఐ నారాయణగౌడ్, హెడ్ కానిస్టెబుల్ నర్సింలు, కానిస్టెబుల్స్ రాజశేఖర్,రాజు, ఆంజనేయులు, విఠల్‌ను ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అభినందించారు. చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్‌రెడ్డి నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపర్చనున్నట్లు ఆయన తెలిపారు.

నస్తీపూర్‌లో హత్యకు గురైన మహిళ ఆచూకి గుర్తింపు

హత్నూర డిసెంబరు 3,ప్రభాతవార్త: మండలం పరిధిలోని నస్తీపూర్ గ్రామశివారులో హత్యకుగురై,సగంశరీరం కాలిన స్థితిలో లభించిన మహిళను పోలీసులు గుర్తించారు.పుల్కల్ మండల బస్వాపూర్ గ్రామానికి చెందిన గొల్ల లలితగా గుర్తించారు.శనివారం సంగారెడ్డి నుండి స్వగ్రామానికి బస్సులో బయలుదేరిన మహిళా,ఇంటికి చేరకుండా,హత్నూర మండలం,నస్తీపూర్ శివారులో శవమైఉన్నస్థితిలో ఆదివారం ఉదయం గుర్తించిన విషయం తెలిసిందే.హత్యకు గలకారణాలు తెలియాల్సి ఉంది.హత్యచేసిన వారిని గుర్తించేందుకు పోలీసుల విచారణ ముమ్మరంగా సాగుతోంది.

తహసీల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలి

-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్

కొల్చారం, డిసెంబరు 3 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తిచేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రంగంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ర్యాలీగా బైకులపై వెళ్లి కొల్చారం తహసీల్దార్‌కు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పుర్ర ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపట్ల ముఖ్యమంత్రి అసెంబ్లీలో దేశంలో ఏ రాష్ట్రం చేయకముందే ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చెప్పారని అన్నారు. వెంటనే ఆయన వర్గీకరణ చేసి మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ తరఫున ఆయన డిమాండ్‌చేస్తున్నామన్నారు. జనవరి 19న హైదరాబాదులో మాదిగల మహా గర్జన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య, బీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యోహాన్, ఎంఎస్‌ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బైండ్ల రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన నాయకులు అల్లారం సుమన్, జగ్గంపేట్ (అగని) మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పిరంగుల కృష్ణ, మల్లేశం, నవీన్,సత్యం, రమేష్, శ్రీనివాస్, జాన్, ప్రతాప్, ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

-ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్

మాట్లాడుతున్న సదానందంగౌడ్

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబరు 3 ప్రభాతవార్త: ఉపాధ్యాయులకు సంబంధించిన చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు రాజగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. దానికి సంబంధించి 1 శాతం ప్రీమియం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య మాట్లాడుతూ 317 బాధితులు ఉండరాని వారి స్వంత జిల్లాలకు పంపాలన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు నర్సింలు, ఎర్ర రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సాబీర్ అలీ, జిల్లా ఆర్థిక కార్యదర్శి కిష్టయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భూపతి గౌడ్,,పల్ల రవి, పాండు, శివప్రసాద్, నరేష్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

-టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రణీద్ కుమార్



మాట్లాడుతున్న ప్రణీద్ కుమార్

వెల్దుర్తి, డిసెంబరు 3 ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్ర రెండవ పీఆర్సీ ని ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలోభాగంగా వెంటనే ప్రకటించి అమలు పరచాలనిటీ ఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రణీద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం వెల్దుర్తి మండలం సభ్యత్వ నమోదులో జిల్లా అధ్యక్షుడు ప్రణీద్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి బయ్యా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల లో భాగస్వాములైన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు భాగస్వాములే అని, వారి భాగస్వామ్యంతోనే ప్రభుత్వ విజయాలను సాధిస్తుందని, విజయ ఫలాలను ఉద్యోగులకు అందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో మేరకు స్థానిక కోల్పోయిన ఉపాధ్యాయులు అందరికీ స్థానిక జిల్లాలకు పంపించేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అందుకు అనుగుణంగా ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో ఉపాధ్యాయుల పాత్ర తగ్గించి ప్రత్యేక మెనూ వ్యవస్థను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యా రంగ సంస్కరణలపై ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో, విద్యారంగ నిపుణులతో చర్చించి విద్యారంగ శ్రేయస్సు కొరకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పరశురాం, ప్రధాన కార్యదర్శి మల్లేశం, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గజ్వేల్ టౌన్, డిసెంబరు 3(ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులు అనిల్, నర్సమ్మ, హరిక, యాదమ్మలతోపాటు మొత్తం 11 మందికి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, జిల్లా మాజీ చైర్మన్ ఉప్పల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఐపిఎస్ అధికారిని కలిసిన లెక్చరర్లు

రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 3, ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు లెక్చరర్లు నూతన ఐపీఎస్ అధికారి ధీరజ్‌రెడ్డిని మంగళవారం కలిశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సత్యనారాయణరెడ్డి కుమారుడు ఇటీవల సివిల్ సర్వీస్‌లో ర్యాంకు సాధించి ఐపీఎస్ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన రామాయంపేట పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కళాశాలకు చెందిన లెక్చరర్లు ప్రకాష్, బాబురావు, అశోక్‌గౌడ్ ఆయనను కలిసి, అభినందించారు. తమ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సత్యనారాయణరెడ్డి కుమారుడు ఐపీఎస్ అధికారి కావడం ఎంతో ఆనందదాయకం ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

ఐపిఎస్ అధికారితో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు

ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 3 ప్రభాతవార్త: ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాలలోభాగంగా మున్సిపల్ కార్మికులకు 50 రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ సంధ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నవీన్, మెడికల్ ఆఫీసర్స్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహనకు ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరింతగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అనంతరం మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలలో భాగంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ బ్లడ్ శాంపిల్‌తో టెస్ట్ చేయించుకున్నారు. మున్సిపాలిటీలో 150 మంది పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, వారందరికీ 50 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏదేని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా నియోజకవర్గ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి అందరికీ విద్య అందుబాటులోకి నినాదంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు రుణమాఫీ, సన్న ధాన్యానికి 500 బోనస్, 200 లోపు యూనిట్లు వినియోగదారులకు ఉచిత విద్యుత్, రూ.500 లకు రాయితీపై గ్యాస్ ఇస్తున్నామని తెలిపారు. త్వరలో ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడం, ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ డిసిపి ఆకస్మిక తనిఖీ

ఆమనగల్లు, డిసెంబరు 3, ప్రభాతవార్త: శంషాబాద్ అడిషనల్ డిసిపి రామ్‌కుమార్ మంగళవారం ఆమనగల్లు పోలీస్‌స్టేషను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పనితీరుపై ఆయన సమీక్ష నిర్వ హించారు. ఆమనగల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్, ఎస్సై బి.వెంకటేశ్‌లు అడిషనల్ డిసిపికి పూర్తి వివరాలను వివరించారు. అలాగే కేసుల నమోదు,పరిష్కారం, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా గమనించారు.

లగచర్ల నిందితులకు బెయిల్ నిరాకరణ

-ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని సూచించిన వికారాబాద్ కోర్టు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై జరిగిన దాడి ఘటనలోని నిందితులకు సంబంధించిన బెయిల్ పిటిషన్‌ను మంగళవారం వికారాబాద్ జిల్లా కోర్టు నిరాకరించింది. లగచర్ల ఘటనలోని నిందితులకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ, బిఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు నవంబర్ 14వ తేదీన వికారాబాద్ జిల్లా కోర్టులో 5 పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విషయమై 4 సార్లు వాదనలు సైతం బిఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు వినిపించినట్లు తెలిపారు. మంగళవారం బెయిల్ పిటిషన్‌పై వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉండగా, బెయిల్ నిరాకరించారని బిఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన అంశము అయినందున తమ పరిధిలోకి రాదని, తాము బెయిల్ ఇవ్వలేమని వికారాబాద్ కోర్టు స్పష్టం చేసింది. ఈ విషయమై ప్రత్యేక కోర్టును ఆశ్రయించాలని బెయిల్ పిటిషన్ దారులకు వికారాబాద్ కోర్టు సూచించినట్లు బిఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు తెలిపారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

వికారాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభం చేయనున్న క్రమంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జనరల్‌వార్డులు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూ గదులను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణతో పాటు గదులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం అనంతగిరిగుట్టలో నిర్మించిన సమీకృత ఆయుష్ వైద్యశాలను పరిశీలించారు. వైద్యశాల ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలను సమర్పించాలని టీఎస్ జిఎంఐడిసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ ను ఆదేశించారు. ఆయన వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంచందర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ ఉన్నారు.

ఎటిఎం లూటీకి యత్నించిన దొంగలు

తాండూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త:

ముఖానికి మాస్కులు ధరించిన గుర్తు తెలియని దొంగలు ఏటీఎంలో లూటీకి యత్నించారు. కరెంటు కనెక్షన్ కట్ చేసీ చోరీకి యత్నించగా వెంటనే అలారం మోగడంతో నిందితులు అక్కడి నుండి పారిపోయారు. ఈ సంఘటనకు సంబందించి అక్కడే ఉన్న సీసీ పుటేజీలో రికార్డు అయ్యింది. కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కరణ్‌కోట్ గ్రామంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముఖానికి మాస్కులు ధరించి దొంగతనానికి యత్నించారు. కరెంట్ ఎటీఎంకు సంబందించి కరెంటు కనెక్షన్ కట్‌చేసి లోనికి ప్రవేశించిన దొంగలు ఏటీఎంను పగలగొట్టేందుకు ప్రయత్నించగా వెంటనే అలారం మోగింది. దీంతో బ్యాంకు అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే కరణ్‌కోట్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లే సరికి దొంగలు పారిపోయారు. ఏటీఎం నుండి ఎలాంటి డబ్బులు చోరీ జరగలేదని పోలీసులు తెలిపారు. అయితే, చోరీకి యత్నించిన సంఘటనకు సంబందించి సీసీ కెమెరాలు రికార్డు అయ్యిందని వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలకు సంబందించి ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

నర్సింగ్ కళాశాల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టాలి

-కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, డిసెంబరు 3, ప్రభాతవార్త: కొడంగల్ పట్టణంలో నర్సింగ్ కళాశాల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం పట్టణంలోని సమీకృత బాలికల వసతిగృహ సముదాయంలో తాత్కాలికంగా నిర్వహించే నర్సింగ్ కళాశాల భవనాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యవేక్షించి పరిశీలించారు. భవనానికి సంబంధించి అన్ని మౌలిక సదుపాయాలతో పాటు కావాల్సిన మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణంలోని మార్కెట్ కమిటీ సమీపంలోని హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులకు అల్పాహారం సిద్ధంచేసి అందించే వంటశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాల్లోని 312 పాఠశాలల్లో 27వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

హోంగార్డును సన్మానించిన జిల్లా ఎస్పీ

వికారాబాద్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కార్యాలయంలో కమ్యూనికేషన్ విభాగంలో దీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన హోంగార్డ్ అధికారి జి.సత్తయ్య జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన హోంగార్డ్స్ అధికారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఏదైనా అవసరం వస్తే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. హోంగార్డ్స్ అధికారులు పోలీస్ శాఖకు చేసే సేవలు ఎంతో విలువైనవని, వారి సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ డేవిడ్, జిల్లా హోంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా, జిల్లా లోని హోంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో స్వామివారి ఆదాయం లెక్కింపు

కీసర, డిసెంబరు 3, ప్రభాతవార్త: కీసరగుట్ట శ్రీభవానీరామలింగేశ్వర స్వామి ఆలయ హుండీని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ ఆధ్వర్యంలో మంగళవారం లెక్కించారు. చైర్మన్ మాట్లాడుతూ కార్తీకమాసంలో ప్రసాదాలు, అభిషేకములు, దర్శ నం టికెట్లు కలుపుకుని 1 కోటి 1 లక్ష 81 వేల 543 రూపాయలు వచ్చాయన్నారు. కేవలం ఒక్క హుండీకే 30 లక్షల 52 వేల 236 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సారి 29 లక్షల రూపాయల ఆదాయం అధికంగా వచ్చిందన్నారు. ఈ ఆదాయం రికార్డుస్థాయిలో అధికంగా వచ్చిందన్నారు. ఈ సంవత్సరం భక్తులు అభిషేకములందు అధికసంఖ్యలో పాల్గొన్నార న్నారు. ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంలో భాగంగా అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం మహాసభలను విజయవంతం చేయాలి

ఘట్‌కేసర్, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఈనెల 7న జరిగే సిపిఎం మేడ్చల్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీనియర్ నాయకులు చింతల యాదయ్య పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి ఎన్.సబిత ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. చింతల యాదయ్య, సబితలతోపాటు నాయకులు పాల్గొని పోస్టర్‌ను విడుదలచేసి నినాదాలు చేశారు. డిసెంబర్ 7,8ల్లో నిజాంపేట్ ప్రగతినగర్‌లో జరగనున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతినిధుల సభలో మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను కల్పించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల హామీలను అమలుచేయాలని ప్రారంభసభకు ముఖ్యఅతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు బి.సునీత, చెరుకు శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజలకు కనీస వైద్య సౌకర్యాలు కల్పించాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబరు 3, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు కనీస వైద్యసౌకర్యాలు కరువై చాలా ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం నాడు ఆయన పలువురు బిజెపి నాయకులతో కలిసి రామాయంపేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)ని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలు, అక్కడి వసతులను, వారి ఇబ్బందులను గురించి పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలను వెచ్చించి కార్పోరేట్ స్థాయి హంగులతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మించారన్నారు. పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశారని, కానీ గత ప్రభుత్వ తీరులాగే ప్రస్తుత ప్రభుత్వం తీరుకూడా మారలేదని విమర్శించారు. 44వ జాతీయ రహదారిపై ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు అందుబాటులో లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఖాళీ బెడ్లు దర్శనమిస్తున్నాయన్నారు. గైనకాలజిస్టు, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ వైద్యుల కొరత ఉందని, ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో ఉన్న సదుపాయలు కూడా



మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

సిహెచ్‌సిలో లభించట్లేదని మండిపడ్డారు. వైద్య విధాన పరిషత్‌లో ఉన్న ఆసుపత్రిలో వైద్యులను వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రులకు వత్తాసు పలుకుతూ, ప్రభుత్వ ఆసుపత్రిని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గతంలో రామాయంపేట ఆసుపత్రి ఒక వెలుగు వెలిగిందని, రాజకీయ ప్రయోజనం కోసం పిల్లల వైద్యులను మార్చారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతపై గతంలో సంబంధిత మంత్రిని సైతం నిలదీయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లానుండి వైద్యం అందని ద్రాక్షగా మిగిలిపోతుందన్నారు. కాగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిలో ఫెయిలయ్యారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సమస్యల మీదనే బిజెపి పార్టీ తరపున ప్రజల పక్షాన మాట్లాడుతున్నామన్నారు. రాజకీయంగా మాట్లాడడం లేదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతేనే వెంటపడి ప్రశ్నిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడంలో ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్ ఆధ్వర్యంలో వస్తున్న 10 లక్షల బీమాను ఆరోగ్యశ్రీగా మార్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పంజా విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చిమ్మన్నమైన శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, మండల ఇంచార్జి వెలుముల సిద్ధరాములు, పట్టణ అధ్యక్షుడు దమ్మయ్యగారి భానుచందర్, మండల ప్రధాన కార్యదర్శులు దిలీప్ కుమార్, నవీన్‌గౌడ్, సీనియర్ నాయకులు జంగంపల్లి శంకర్‌గౌడ్, నరేందర్ చారి, లావణ్య, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబరు 3, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలు రామాయంపేట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ పచ్చజెండా ఊపి ప్రారంభించిన మహిళల భారీ ర్యాలీని ప్రారంభించారు.రాజేంద్రనగర్, సిద్దిపేటరోడ్, వివేకానంద సర్కిల్, బస్టాండ్ నుండి తిరిగి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పార్శిశుధ్య కార్మికులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా మహిళలకు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. తర్వాత మెప్మా సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు మహిళా శక్తి యూనిట్‌లకు సంబంధించిన చెక్కులను, స్ట్రీట్ వెండర్ రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు సంబంధించి ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మున్సిపల్ కమీషనర్ దేవేందర్, మేనేజర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిప్రియ, మున్సిపల్ కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, సుందర్ సింగ్, దేమె యాదగిరి, మెప్మా రిసోర్స్‌పర్సన్ (ఆర్పీ)లు మర్కు లావణ్య, రజిత, వసంత, స్వాతి, జి. స్రవంతి, విజయశ్రీ, ఆర్. లావణ్య, బాల్‌లక్ష్మి, తరంగిణి, ఆర్.స్రవంతి, కె.శ్రీలత, పి.శ్రీలత, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే కేసులు తప్పవు : ఎస్ఐ

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న పట్టణ ఎస్ఐ కాశీనాథ్

జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఆటో డ్రైవర్లు తమ ఆటోలను రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తే కేసులు తప్పవని పట్టణ ఎస్ఐ ఎం కాశీనాథ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పోలీసు ఠాణా ఆవరణలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ పట్టణంలో రోజురోజులు ట్రాఫిక్ పెరుగుతోందని, ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన బాధ్యత పోలీసు, పౌరులపై ఉందని గుర్తు చేశారు. ఆటోలను బస్టాండ్ ప్రాంతంతో పాటు ఇతర కూడళ్ల వద్ద రోడ్డు పక్కనే పార్కింగ్ చేయడం మూలంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆటో స్టాండ్‌లోనే తమ ఆటోలను పార్కింగ్ చేసుకోవాలని, రోడ్లపై ఆపితే కేసులు తప్పవని ఆటో చోధకులకు ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో చోధకులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆరోగ్య కేంద్రం సిహెచ్‌వో యాదగిరికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట, డిసెంబరు 3,ప్రభాతవార్త: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం డిమాండ్‌చేశారు. మంగళవారం చిన్నశంకరంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన వ్యక్తం చేశారు. సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం రూ.18వేల రుపాయలు ఇవ్వాలని, ఆదివారం అందరితో సమానంగా సెలవు ఇవ్వాలన్నారు. కనీసం ప్రసూతి సెలవులు ఇవ్వకుండా వారి జీవితాలతో ఆడుకోవడం సరికాదన్నారు. ఎన్నికలవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామిలకు కట్టుబడి ఉండాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీహెచ్‌వో యాదగిరికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు దేవమ్మ, నాగమణి,ఉర్మిళ, కవిత,లలిత సంతోషలు పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

రామచంద్రాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త: బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి బిఈడి కెబి రాజా, హెచ్‌పి ఈపి ఈడి శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వికలాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. వికలాంగులను ప్రోత్సాహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. వికలాంగుల అభివృద్ధికి బెల్ యాజమాన్యం తన వంతు కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వికలాంగులకు పలు పరికరాలను, వస్తువులను పంపిణి చేశారు. బిహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్ పరిపాలన విభాగం ఏటిఎం సురన్‌ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో బెల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసినవారికి మెలోడి కేవీ రాజా ప్రత్యేకంగా అభినందించారు.

చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: చదువుతో పాటు ఆరోగ్యం చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ పరిదిలోని ఎన్నెపల్లి చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువకులతో కలిసి 2కె రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విజయోత్సవాల కార్యక్రమాలను తొమ్మిది రోజుల పాటు శాఖలవారీగా నిర్వహించడం జరుగుతుందని, ఆయా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ప్రతిరోజు 24గంటల సమయంలో, ఉదయం గంట పాటు ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసం ఒకగంట పాటు ఆరోగ్యసూత్రాల ం పాటించాలని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలను పాటిస్తే వయసు పెరిగిన కొద్దీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యసూత్రాలను పాటిస్తూ వ్యాయామంచేయాలని సూచించారు. 2కె రన్ విజయవంతం చేసిన అధికారు లను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల ప్రజాపాలనపై ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్, డివైఎస్ఓ హ ంమంతరావు రావు, డిటిడిఓ కమలాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, బిసి, మైనార్టీ, ఎస్టీ హాస్టల్స్ విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు

అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత
ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు

చేర్యాల, డిసెంబరు 3, ప్రభాతవార్త : అడవులు, వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యతని చేర్యాల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు అన్నారు. మంగళవారం చేర్యాల మండలం నాగపురి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రజలకు అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై ఆయన అవగాహన కల్పించారు. అడవుల సంరక్షణతో వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. అడవిలోని విలువైన సంపదను పాడు చేయకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిది అని తెలిపారు. పశువులకాపరులు, బాటసారులు, రైతులు ఎవరైన కాని అడవులకు నిప్పుపెట్టకూడదని సూచించారు. అడవుల్లో చెట్లను కొట్టడం, జంతువులను వేటాడకూడదని ఎవరైనా జంతువులకు హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి : డిఇవో

విద్యార్థులతో భోజనం చేస్తున్న డిఇవో శ్రీనివాస్‌రెడ్డి

చేర్యాల, డిసెంబరు 3, ప్రభాతవార్త : విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని సిద్దిపేట డీఈవో ఈ. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని భవిత సెంటర్‌లో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొని క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మండల విద్యాధికారి రవ్వ కిష్టయ్య ఉన్నారు.

క్రీడా పోటీల్లో పాల్గొనేవారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి రాధిక

దూళిమిట్ట (మద్దూరు), డిసెంబర్ 3, ప్రభాతవార్త : చీఫ్ మినిస్టర్ కప్ 2024 క్రీడా పోటీల్లో పాల్గొనే యువకులు ఆన్‌లైన్‌లో వారి పేర్లను నమోదు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాధిక తెలిపారు. మంగళవారం మద్దూరు మండల కార్యాలయంలో మండల స్థాయి కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఆసక్తి గల యువత 18 సంవత్సరాల నుండి ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనాలంటే ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి గెలుపొందిన వారు మండల, జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ, ఎంపీఓ, ఏంఈవో, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యాపారులు నిబంధనలు పాటించాలి
-జిల్లా వ్యవసాయాధికారి రాధిక

ఫర్టిలైజర్ దుకాణంలో రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

మద్దూర్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త): ఫర్టిలైజర్ వ్యాపారస్తులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి రాధిక హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని గాజీపల్లి, వల్లంపట్ల, రేబర్తి గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ స్టాక్, ధరల పట్టిక బోర్డును రైతులకు కనబడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వ్యాపారులు విత్తనాల బిల్లులు, ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో అధికారులకు చూపించాలని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరి బిల్లులు పొందాలని, పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లులను జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని సూచించారు.

దివ్యాంగులు ప్రతి రంగంలోను రాణించాలి

మాట్లాడుతున్న ఐఈ కో-ఆర్డినేటర్ రంగనాథ్

మద్దూర్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త): దివ్యాంగులు ప్రతి రంగంలో ప్రపంచ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ రంగనాథ్ సూచించారు. మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మద్దూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో దివ్యాంగులైన విద్యార్థులకు క్రీడల నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ రంగనాథ్, ఎంఈఓ వెంకటరాములు మాట్లాడుతూ దివ్యాంగులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ విద్య కోసం ప్రత్యేక బోధన చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, విఆర్‌సీలు మండల అధ్యక్షుడు శ్రీనివాసాచారి, స్పెషల్ ఎడ్యుకేటర్ రమ్య, సహాయక రిసోర్స్ వర్సన్లు రజిత, అరుణ, మండల రిసోర్స్ పర్సన్స్ నాగరాజు, అంజలి, దివ్యాంగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేరుశనగ సాగు లాభదాయకం : ఏవో శ్రీనాథ్

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త : యాసంగిలో వేరుశనగ సాగు రైతులకు లాభదాయకమని సిద్దిపేట అర్బన్ ఏవో శ్రీనాథ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మందపల్లి గ్రామంలో వేరు శనగ పంటను సాగుచేస్తున్న రైతు జైపాల్‌రెడ్డి పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పంట చేనును పరిశీలించిన ఏవో తగు సూచనలు చేశారు. యాసంగి వేరుశనగ సాగు చేసే రైతులు నవంబర్ లోపే పంటను సాగు చేస్తే లాభాలు ఎక్కువ వచ్చే అవకాశం ఉంటున్నారు. విత్తనాలు వేసే సమయంలో విత్తన శుద్ధి తప్పకుండా చేయాలన్నారు. ఈ కాలంలో పంటకు వచ్చే రోగాలు, వాటాల్సిన మందులను గురించి వివరించారు.

ప్రజా పాలనలో ప్రజలదే అధికారం

పిసిసి ఇందిరమ్మ కమిటీల సమన్వయకర్త మేయర్ పారిజాత


ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ప్రశాంతిని సన్మానిస్తున్న మేయర్ పారిజాత, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): ఇందిరమ్మ రాజ్యంలో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుండగా ప్రజాపాలనలో పూర్తి అధికారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకే వర్తింపజేసినట్లు పిసిసి ఇందిరమ్మ కమిటీల సమన్వయకర్త బడంగంపేట్ మేయర్ పారిజాత పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో మల్లారెడ్డి గార్డెన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేయర్ పారిజాత మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దివ్యాంగులు, పారిశుద్ధ్య కార్మికులకు, వ్యవసాయ కూలీలకు, నిరుపేదలకు ప్రాధాన్యత ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల అమలుతో ప్రతిపక్ష పార్టీల విమర్శలకు సిఎం రేవంత్‌రెడ్డి తగిన బుద్ధిచెప్పగా వారు జీర్ణించుకోలేకనే ప్రజలను రెచ్చగొడుతూ ప్రజాపాలనపై ఆరోపణలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2 లక్షల పంట రుణమాఫీతో అన్నదాతలు సంతోషంగా ఉండగా, పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేస్తూ గిట్టుబాటు ధర కల్పిస్తుండడంతో ఆర్థికంగా ప్రయోజనం చేకూరుస్తున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా తల్లి రుణం తీర్చుకోవాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినట్లుగానే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కష్టపడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం ప్రజలకు అందేలా చూడాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు, నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, మాజీ ఎంపిపి మోహన్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మండల మైనార్టీ నాయకుడు అజ్గర్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వాహిద్, లక్ష్మారెడ్డి, సుభాష్‌చంద్రబోస్, రాంచంద్రాచారి, జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, నేత నాగరాజు, సురేష్, గాజుల శ్రీనివాస్, సొక్కం సురేష్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలో చోటు దక్కడం ఆనందంగా ఉంది

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సహకారంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన తనకు ఇందిరమ్మ కమిటీలో చోటు దక్కడం ఆనందంగా ఉందని మాజీ ఎంపిటిసి పంజాల ప్రశాంతి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా తనవంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకులు

ఇథనాల్ కర్మాగారం ఏర్పాటును రద్దు చేయాలి
అఖిలపక్ష నాయకుల డిమాండ్

బెజ్జంకి, డిసెంబరు 3, ప్రభాతవార్త : మండలంలోని గుగ్గిళ్ల, తిమ్మాయిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కర్మగార నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి ఈ నిర్మాణాన్ని విరమించుకోవాలని మండల అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో అఖిల పక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ఇందులో సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, బిఎస్పి, బిజెపి పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కర్మాగారం ఏర్పాటు చేస్తే ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన అవకాశం ఉందన్నారు. ఈ నిర్మాణం విషయంలో ముందుగా గ్రామ సభ నిర్వహించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా జరుపుతున్న నిర్మాణాన్ని వెంటనే ఆపాలన్నారు. లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామాలలోని ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మన్, బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, బిఎస్పి మండల అధ్యక్షులు రాజు, సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, సంగెం మధు, సాయి, కృష్ణ, లింగం తదితరులు ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి, డిసెంబరు 3, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు యాసంగి సాగుకు సిద్ధంగా ఉన్నారని వారికి పంట పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం ఇస్తానని హామీ ఇచ్చిన రైతు భరోసా ఇవ్వడకపోవడం సిగ్గుచేటన్నారు. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తి స్థాయిలో చేయకపోవడాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల, సంక్షేమ హాస్టల్‌లలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్తతకు గురైనా పట్టించుకున్న పాపాన ప్రభుత్వం పోలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మాజీ ఎఎంసి వైస్ చైర్మెన్ హన్మండ్ల లక్ష్మారెడ్డి, దుర్గా, సుదర్శన్, కిష్టయ్య, మహేందర్, మోహన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

నంగునూర్, డిసెంబరు 8, ప్రభాతవార్త : ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అనగోని లింగంగౌడ్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని పాలమాకుల గ్రామంలో వారు మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ కాకుండా అనారోగ్య తెలంగాణగా తెలంగాణ రాష్ట్రాన్ని మారుస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాలలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపిస్తుందన్నారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయకుండే పూర్తి స్థాయిలో చేశామని గొప్పలు చెప్పుకోడం సిగ్గుచేటన్నారు బిఆర్ఎస్ హయాంలో వైద్య రంగానికి ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యతనిచ్చి పేదలకు మెరుగైన వైద్యం అందించిందన్నారు. ప్రస్తుతం సర్కారు దవాఖానాలలో మందు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

జనవరి 11న జిల్లా బాడీ బిల్డింగ్ పోటీలు, ఎంపికలు

సిద్దిపేట రూరల్, డిసెంబరు 3, ప్రభాతవార్త : జిల్లా అమెచూర్ బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ పోటీలు, ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరువా అశోక్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడుతూ, జనవరి 11న సాయంత్రం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని విపంచి ఆడిటోరియంలో పోటీలు, ఎంపికలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. 50 నుంచి 55 బరువు 55 టూ 60, 60 టూ 65, 65 టూ 70, 80 టూ 85 బరువు విభాగాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. మిస్టర్ సిద్దిపేటగా గెలుపొందిన బాడీ బిల్డర్‌కు ప్రైజ్ మనీ బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు పాల్గొని పోటీలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి బాలగోని సత్యంగౌడ్, కార్యవర్గ సభ్యులు సిద్దులు, శేఖర్, షాకత్ అప్సర్, అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

గజ్వేల్‌లో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గజ్వేల్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అధ్యక్షతన కమిషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి మున్సిపల్ కార్యాలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు. పారిశుద్ధ్య కార్మికులు అందించే సేవల గురించి మాట్లాడడంతో పాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి వారికి కావాల్సిన మందులు అందజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో సామూహిక భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఏఎంసి డైరెక్టర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మెప్మా సిఓ సరిత, ఆర్‌పిలు, కార్యాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

న్యాయవాద వృత్తి పవిత్రమైనది

ఎజిపి కిరణ్‌సాగర్‌కు ఘన సన్మానం

గజ్వేల్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): ప్రపంచ న్యాయవాద దినోత్సవం, దేశ ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకొని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రాంమోహన్‌రావు గజ్వేల్ ఏజిపి కిరణ్‌సాగర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజిపి కిరణ్‌సాగర్‌ను సన్మానించడం యువ న్యాయవాదులకు స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బెజుగామ నాగేందర్‌రావు, బండారు రాంఫణీందర్‌రావు, దేవాలయ ప్రధాన అర్చకులు దేశపతి రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏజిపి కిరణ్‌సాగర్‌ను సన్మానిస్తున్న బండారు రాంమోహన్‌రావు

బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఎక్కడ ?

3వ వార్డును పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి చేసిన అభివృద్ధి ఏముందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో పర్యటించి వార్డు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 3వ వార్డు అభివృద్ధి చెందిందని స్థానిక ప్రజాప్రతినిధి గొప్పలు చెప్పుకుంటున్నారని, వార్డులో కలియ తిరిగితే అభివృద్ధి ఎక్కడ జరిగిందో తెలియడంలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గత ప్రభుత్వంలో అనేక నిధులు అభివృద్ధి కోసం ఇచ్చినా స్థానిక ప్రజాప్రతినిధులకు పనులు చేయడం చేతగాక కాలయాపన చేశారన్నారు. గతంలో సుమారు 100 కోట్ల రూపాయలతో మున్సిపల్‌లో ప్రతి వాడలో అండర్ డ్రైనేజీ ఉండాలని నిధులు విడుదల చేస్తే ఐదు సంవత్సరాలు గడిచినా నిర్మాణం పూర్తి చేయలేని అసమర్థ పాలకవర్గం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు కొరత లేకుండా మంజూరు చేసినా గానీ అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రజలు బిఆర్ఎస్ నాయకులను నిలదీస్తున్నారన్నారు. 3వ వార్డులో ప్రధాన రహదారి అయిన జగదేవ్‌పూర్ రోడ్డు నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు గతంలో సిసి రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి నిధులు మంజూరైనా రోడ్డు వేయలేదన్నారు. నిత్యం ఆ రోడ్డులో వచ్చే వాహనాలకు, నడిచే వారికి నరకయాతన కనిపిస్తుందని, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్‌ను రోల్ మోడల్‌గా చేశామని చెప్తుండగా పైన పటారం లోన లొటారం అన్నట్లు మున్సిపాలిటీ పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ హయాంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో 3వ వార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి సత్యం, గుండు లక్ష్మణ్, పెర్క నాగరాజు, ప్రొద్దుటూరి వేణు పాల్గొన్నారు.

అండర్‌డ్రైనేజీని పరిశీలిస్తున్న ఊడెం శ్రీనివాస్‌రెడ్డి


శ్రీకాంత్‌చారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

శ్రీకాంత్‌చారిని తెలంగాణ గడ్డ ఎప్పటికీ మరవదు
-ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రీకాంత్‌చారి చేసిన బలిదానం ఎవరూ మరువలేనిదని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, అమరుడు శ్రీకాంత్‌చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కెసిఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంత్‌చారి అగ్నికి ఆహుతై అమరుడయ్యారన్నారు. ఆయన ప్రాణ త్యాగంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యువజన అధ్యక్షుడు స్వామిచారి, కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, హజ్ కమిటీ మెంబర్ జాఫర్‌ఖాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో శ్రీకాంత్‌చారి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

గజ్వేల్‌లో శ్రీకాంత్‌చారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

గజ్వేల్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి సందర్భంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్‌పట్టణంలోని ఢిల్లీవాలా హోటల్ సమీపంలో శ్రీకాంత్‌చారి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్‌చారి విగ్రహాన్ని గజ్వేల్‌లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం కోశాధికారులు అరుణోజి లక్ష్మినర్సింహ్మాచారి, గడియారం నాగరాజుచారి, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్‌చారి, మహేష్‌చారి, అరవిందచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి

కొండపాక, డిసెంబరు 3, ప్రభాతవార్త : తుది దశ తెలంగాణ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతిని కొండపాక మండల కేంద్రంలో, కుకునూరుపల్లి మండల పరిధిలోని మంగోల్‌లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం అయన ఫ్లెక్సికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగశీలి అన్నారు. కార్యక్రమంలో మంగోల్ మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ కుమార్, అంబటి బాల్‌చందర్, బొద్దుల రామకిష్టయ్య, కొడకండ్ల భిక్షపతి, బాల్‌నర్సు యాదవ్, కనకరాజు, చెన్న రమేష్, పివి నవీన్, తుపాకుల శేఖర్, నల్ల రవి, సంతు, మెడికల్ శ్రీరామ్, శ్రీకాంత్, చింతల భాను తదితరులు పాల్గొన్నారు.

పశువుల సంరక్షణలో రైతులు మెలకువలు పాటించాలి

వర్గల్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): పశువుల, దూడల సంరక్షణలో పాడి రైతులు మెలకువలు పాటించాలని, శీతాకాలంలో దూడల సంరక్షణపై శ్రద్ధ వహించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ సర్వోత్తమ్ సూచించారు. మంగళవారం వర్గల్ మండలం సీతారాంపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా గోపాలమిత్రల సహకారంతో ఉచిత వైద్యశిబిరం, మేలుజాతి దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 19 పశువులకు గర్భనిర్ధారణ, 3 పశువులకు గర్భాధారణ సూదులు, 2 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 14 పశువులకు సాధారణ చికిత్సలు, 32 దూడలకు నట్టల నివారణ మందులు వేసినట్లు పశువైద్యాధికారి సర్వోత్తమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్‌గౌడ్, గోపాలమిత్రలు ఆంజనేయులు, సురేష్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఆశా వర్కర్ల డబ్బులు చెల్లించాలి
-సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మరాటి కృష్ణమూర్తి

జగదేవ్‌పూర్, డిసెంబరు 3 (ప్రభాతవార్త): మండలంలోని తీగుల్, జగదేవ్‌పూర్ పిహెచ్‌సిలపరిధిలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు పల్స్ పోలియో, లెప్రసీ పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మరాటి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్లతో కలిసి తీగుల్, జగదేవ్‌పూర్ పిహెచ్‌సిల వైద్యాధికారులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సత్యప్రకాష్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆశాలకు కనీసవేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఆశాల పోస్టులలో కొత్తవారిని నియమించి పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ మండల ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు మాధవి, కవిత, నిర్మల, అనురాధ, పద్మావతి, ఉమారాణి, బాలమణి, కవిత, ప్రియాంక, మమత, సంతోష, వసంత, సలీం పాల్గొన్నారు.

వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

చోరీకి పాల్పడిన ఇద్దరు అరెస్ట్

చేర్యాల, డిసెంబరు 3, ప్రభాతవార్త : ఆలయంలో చోరికి పాల్పడిన ఇద్దరి వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలోని కనకదుర్గా మాత ఆలయంలో గత నెల 30న రాత్రి నిందితులు పెద్దపల్లి జిల్లా హనుమంతుల పేటకు చెందిన త్రిదండి పని అనిల్, పైడి అజయ్‌లుగా హుండీని దొంగలించారని మంగళవారం గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితులను చూపిస్తున్న పోలీసులు

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఎంఈఓ శంకర్

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

పుల్‌కల్, డిసెంబరు 3, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగులు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శంకర్ హాజరై పభుత్వం దివ్యాంగులకు కల్పిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పుల్‌కల్, ముదిమాణిక్యం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మతివిద్యావతి, శ్రీధర్, ఉపాధ్యాయులు మాధవి ఐఆర్‌పి, రవీందర్, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో...

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందచేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

రామచంద్రాపురం, డిసెంబరు 3, ప్రభాతవార్త: పటాన్‌చెరులోని జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ, బిఆర్‌ఎస్ నాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై 225 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, బ్లైండ్ స్టిక్స్, వినికిడి పరికరాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ప్రాజెక్ట్ అధికారి ప్రభాకర్, పటాన్‌చెరు, రామచంద్రాపురం కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, బూరుగడ్డ పుష్పనగేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడపల్ భవిత సెంటర్‌లో...

దివ్యాంగ విద్యార్థినికి బహుమతి అందచేస్తున్న ఎంఈఓ

సిర్గాపూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని కడపల్ భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. మండలంలో 44 మంది దివ్యాంగ విద్యార్థులు ఉండగా ఐఈఆర్‌టి ప్రత్యేక శిక్షకులు చంద్రశేఖర్ విద్యను అందచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్, చౌకి కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు భన్సిలాల్, ఫిజియోథెరపిస్ట్ అన్నారావ్, ఉపాధ్యాయులు బస్వరాజు, సిఆర్‌పిలు శివకుమార్ స్వామి,పి శోభ, జలీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే అందచేయాలి

క్లస్టర్ అధికారులు వినతిపత్రం అందచేస్తున్న ఆశా వర్కర్లు తదితరులు

జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త: అతితక్కువ వేతనంతో పని చేస్తున్న ఆశవర్కర్లతో రోజువారి పనికాకుండా అదనంగా పనులు చేయిస్తున్న ప్రభుత్వం లెప్రసి సర్వే చేయించి ఎలాంటి పారితోషికాలు లేకుండా చేయాలని ఒత్తిడి తేవడం సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ అన్నారు. మంగళవారం పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో క్లస్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు బైఠాయించి నిరసన వ్యక్తంచేశారు. గత సంవత్సరం నిర్వహించిన లెప్రసి, పోలియో సర్వేలకు సంబంధించి ఇప్పటి వరకు పారితోషికాలు అందించకపోవడం తగునా అని ప్రశ్నించారు. పాత బకాయిలు చెల్లించాకే కొత్త సర్వేలు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జహీరాబాద్ క్లస్టర్ అధ్యక్ష, కార్యదర్శులు శశికళ, శశిరేఖ, ఉపాధ్యక్షులు నందమ్మ, నాయకులు లక్ష్మి, శ్యామల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి విరాళం అందజేత

శివ్వంపేట, డిసెంబరు 3(ప్రభాతవార్త) : మండల కేంద్రంలోని రామాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వాముల మరుగుదొడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా రూ. 50 వేల విరాళం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ్వంపేట సన్నిధానం స్వాములు నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లకు తన వంతు సహాయం అందించానని, ఇక ముందు స్వాములకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వారాల గణేష్, శివ్వంపేట అయ్యప్ప సన్నిధానం స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన మోహిద్ పటేల్

నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 3, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్‌ను నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది మోహిద్ పాటిల్ మర్యాద పూర్వకంగా మంగళవారం కలుసుకున్నారు. చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్‌ను మోహిద్ పటేల్ పూల బొకేను శాలువాతో సత్కరించారు. నారాయణఖేడ్ పట్టణంలో ముస్లిం షాదీఖానా నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరినట్లు, అందుకు చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు మోహిద్‌పటేల్ తెలిపారు.



రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసి బొకేను అందజేస్తున్న మోహిద్ పటేల్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే

నర్సాపూర్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త)
ప్రస్తుత తరుణంలో మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే సునీతరెడ్డి అన్నారు మంగళవారం నర్సాపూర్‌లోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌జి మహిళలు, పురపాలక సిబ్బంది మెప్మా సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ చౌరస్తాలో ప్రారంభమై పురపాలక సంఘం కార్యాలయంవరకు సాగింది. పురపాలక సంఘం వద్ద సిబ్బందికి హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయగా అందరికీ ఆరోగ్యపరీక్షలు చేశారు. అంతేగాక పురపాలక సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెప్మా విభాగం సంబంధించిన ఎస్ఎస్‌జి మహిళలకు బ్యాంకు రుణాలు వీధి వ్యాపారులకు రుణాలు ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజూరు కాగా లబ్ధిదారులకు చెక్కును ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలన్నారు మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్రసాదుగారి అశోక్‌గౌడ్, ఆర్డీవో మైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ సృజన, పిడి ఇంద్ర, తాసిల్దార్ శ్రీనివాస్ నాయకులు బిక్షపతి, బాలిరెడ్డి, ఆంజనేయులు గౌడ్ జ్ఞానేశ్వర్ గుప్తా, మహిళలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతరెడ్డి

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

నర్సాపూర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఇందిరమ్మ కమి టీల ద్వారా ఇళ్లు లేని పేదలను ఎంపిక చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్,కాంగ్రెస్‌పార్టీ నర్సాపూర్ నియో జకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాల యాల సంస్థ చైర్మన్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని ఐదవ వార్డును ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజ నేయులు గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలు ఐదవ వార్డులో పర్యటించారు ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ పేదలైన పక్క ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికలో ఎలాంటి రాజకీయ దినోత్సవం ఉండబోదని వారు స్పష్టం చేశారు. దీంతో అసలైన ఇండ్లు లేని లబ్ధిదారులకు లాభం చేకూరుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్‌రెడ్డి, ప్రజాపాలన ప్రజా విజయో త్సవాల సమన్వయకర్త జూలకంటి ఆంజనేయులు, మాజీ ఎంపీపీలు, బ్లాక్,మండల, యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6న గౌడ జనుల హక్కుల పోరాట సమితి సమావేశం

పాపన్నపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఈ నెల 6వ తేదీన కౌడిపల్లిలో గౌడ జనుల హక్కుల పోరాట సమితి సమావేశంను నిర్వహిస్తున్నట్లు మండల గౌడ సంఘం మాజీ అధ్యక్షులు నరేందర్‌గౌడ్ తెలిపారు. గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే సమావేశానికి గౌడ జనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై సమావేశాన్ని జయవంతం చేయాలని నరేందర్‌గౌడ్ మండల గౌల కులస్థులకు సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

శివ్వంపేట, డిసెంబరు 3 (ప్రభాతవార్త) : మండల కేంద్రానికి చెందిన పెద్ద కొల సంజీవ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా భోజ్య తాండకుచెందిన రంజా అనారోగ్యంతో మృతి చెందగా రూ.5000 ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగళ్ల లక్ష్మీనరసయ్య, బిఆర్‌ఎస్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్, ఉప సర్పంచ్ పద్మావెంకటేష్, వార్డు మాజీ సభ్యులు వంజరి కొండల్, కుంట రాజు, పంబాల సంతోష్, నాయకులు కుంట లింగం, చింతకింది పోచయ్య, పెద్దకోల్ల రాములు, పాల్గొన్నారు.

ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతి ప్రదానం

నిజాంపేట్, డిసెంబరు 3, ప్రభాతవార్త: ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పునరుద్దరించే ఇంధన వనరుల వినియోగం అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. నిజాంపేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందచేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడవులను కాపాడాలి

చిన్నశంకరంపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: అడవులను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని మండల విద్యాధికారి పుష్పవేణి అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట పురవీధుల్లో అడవిలో అగ్నిప్రమాదం నివారణలపై విద్యార్థులకు, గ్రామస్తులకు అటవీశాఖ సిబ్బందితో అవగాహన కల్పించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అడవులకు నిప్పు పెడితే ముప్పు వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించాలన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాంత్‌చారికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

శ్రీకాంత్ చారికి ఘన నివాళులు

నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 3, ప్రభాతవార్త: మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటయోధుడు శ్రీకాంత్‌చారి అని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీకాంత్‌చారి వర్ధంతిని పురస్కరించుకుని నారాయణఖేడ్‌లో శ్రీకాంత్‌చారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జోరుగా సాగుతున్న తరుణంలో సమైఖ్యాంధ్ర నాయకులు, పాలకులు ఉద్యమాన్ని అణిచివేసే కుట్రలు పన్నుతున్నా తన ఆత్మ బలిదానంతో ఉద్యమం ముందుకు సాగాలన్న కాంక్షతో పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతి అయ్యాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి సాయిరెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, పట్టణ అధ్యక్షులు నగేష్‌సేట్, నియోజకవర్గ టిఆర్‌ఎస్వీ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలుకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్‌లు సంగప్ప, రాజు, నాయకులు గోపాల్, శివ, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే నర్సింలు వన్నె తెచ్చారు : ఎంఇవో

పాపన్నపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: ఉపాధ్యాయ వృత్తికే ఉపాధ్యాయులు తీగల నర్సింలు వన్నె తెచ్చారని మండల విద్యాధికారి కృష్ణ, టేక్మాల్ మండల మాజీ ఎంఈఓలు పాతూరి శంకర్, టి నర్సింలులు కొనియాడారు. పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏడుపాయల శ్రీనివాస్ నిలయంలో మండలపరిధిలోని యూసుఫ్‌పేట్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు తీగల నర్సింలు పదవీ విరమణ పొందిన సందర్భంగా వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నర్సింలును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందోల్ ఎంఈఓ కృష్ణ, మెదక్ జిల్లా పిఆర్‌టియు అధ్యక్షులు సుంకరి క్రిష్ణ, మాజీ అధ్యక్షులు టి రాందాస్, సత్యనారాయణరెడ్డి, మండల పిఆర్‌టియు అధ్యక్షులు ఎండి అమీరోద్దిన్, నాయకులు ఆకులపల్లి దుర్గయ్య, శంకర్‌రావు, టేక్మాల్ మండల మాజీ ఎంఈఓలు పాతూరి శంకర్, టి నర్సింలు తీగల నర్సింలు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు బాల్య, మల్లారెడ్డి, కె సంగమేశ్వర్, నాయకం శ్రీకాంత్, వంశీ కృష్ణ, పంతులు రాజు, దాసరి సురేష్, పోచయ్య, అశోక్‌రెడ్డి, దేవదానం, అబ్రహం, కొత్త మల్లయ్య, కొత్త వెంకటేశం, ఇమ్మడి సంతోష్ కుమార్,టేక్మాల్ పిఆర్‌టియు నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు పెండింగ్ డబ్బులు చెల్లించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు మహేందర్

శివ్వంపేట, డిసెంబరు 3 (ప్రభాతవార్త) : ఆశ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శివ్వంపేట ప్రభుత్వ ఆస్పటల్ ఏఎన్‌ఎంకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో లెప్రసీ సర్వే చేయాలని ఆశ వర్కర్లకు జిల్లా అధికారులు చెప్తున్నారు. వెంటనే లెప్రసీ సర్వే ట్రైనింగ్ లో కూడా ప్రారంభించారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని ఆశ వర్కర్లకు పెండింగ్లో ఉన్న పోలియో చుక్కల డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయాలని ఆయన అన్నారు. ఆశ వర్కర్లకు డబ్బులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు నిర్మల, వెంకటలక్ష్మి, మంజుల, భూలక్ష్మి, భాషమ్మ, సబిత ,అనూష తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న మహేందర్‌రెడ్డి, ఆశ వర్కర్లు

పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

జహీరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:
పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని రాయల్ కోర్టు హాల్‌లో పిఆర్‌టియు అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి మద్దతుగా పిఆర్‌టియు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించిన ఘనత పిఆర్‌టియుకు దక్కుతుందన్నారు. గతంలో మంచి పిఆర్‌సి అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులకు పెద్ద సమస్యగా మారిన సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను సాధించే వరకు పిఆర్‌టియు తరపున పోరాడతామని హామీ ఇచ్చారు. రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిఆర్‌టియు అభ్యర్థి మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గురుకుల, కేజిబీవి ఉపాధ్యాయలకు హెల్త్‌కార్డులు ఇప్పించేందుకు, ఉపాధ్యాయులకు మంచి ఫిట్మెంట్‌తో పిఆర్‌సిని అందించేందుకు, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏలను, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశంలో పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్‌రెడ్డి, నాయకులు గుండు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు ఆకుల మాణయ్య, ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రభువు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ తులసి రామ్ రాథోడ్, పి రాజేంద్రరావు, డివిజన్‌నాయకులు ఎస్ భాగయ్య, అశోక్, శ్రీశైలం, తుకారామ్‌చౌహాన్, చంద్రు రాథోడ్, ఆనంద్, తిరుమలేష్, శ్రీధర్‌నాథ్, నాగయ్యస్వామి, వేణుగోపాల్, మురళీధర్, పాండయ్య, యాదవులు, శ్రీకాంత్, కె.సురేందర్, బి.ప్రదీప్‌కుమార్, బాలయ్య, రమేష్ బానోత్, ఎన్.వరాలు, శివరాజ్, జి.నర్సింలు, అమర్నాథ్‌రెడ్డి, దేవిసింగ్‌చౌహాన్, ఆంజనేయులు, మంజ్యానాయక్, పట్నం సురేందర్, డి.విఠల్, హీరాలాల్‌చౌహాన్,సత్యనారాయణ, కె.ఆనంద్, వెంకటేశం, ప్రకాష్‌రావు, ఎన్.శ్రీనివాస్,మల్లికార్జున్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వంగ మహేందర్‌రెడ్డి

డాక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఆశ వర్కర్లు

పెండింగ్ డబ్బులను అందచేయండి

సిర్గాపూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పోలియో డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆశావర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన వ్యక్తంచేసి డాక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఆశవర్కర్లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు అందించాకే కొత్త సర్వే పనులు అప్పగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 2వ తేదీనుంచి లెప్రసీ సర్వేచేయలని ఆశావర్కర్లకు జిల్లా అధికారులు సూచిస్తున్నారని, శిక్షణలు సైత్రం ప్రారంభించారన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు అందించకుండా కొత్తగా సర్వేలు చేయాలని సూచించడం సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశవర్కర్ అధ్యక్షురాలు భారతి, అంబిక,నయావ్వ నాగమణి, లక్ష్మి, హేమలత పాల్గొన్నారు.

లొద్ద కులాన్ని బిసిలుగా గుర్తించాలి



ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేస్తున్న లొద్ద కులస్థులు

సిర్గాపూర్. డిసెంబరు 3, ప్రభాతవార్త: లొద్ద కులస్థులను బిసిలుగా గుర్తించాలని మంగళవారం ఆర్‌డిఓకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా లొద్ద హన్మంతు మాట్లాడుతూ లొద్ద కులమనేది ఒకప్పుడు ముదిరాజ్ కులంగా ఉండేదన్నారు. లొద్ద కులాన్ని బిసిలుగా గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లొద్ద అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేస్, హన్మండ్లు, హన్మంతు, వెంకటేశం, సంగమేశ్వర్, రవి, అశోక్, సాయిలు, నాగమయ్య, రాజయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

-మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

పాపన్నపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల పంట రుణాలను మాఫీ చేయడంలో పూర్తిగా విఫలం అయిందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో రెండు లక్షల రుణమాఫీ, ఎకరాకు 15వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఏడాది దాటినా వేటిని అమలు చేయలేదని విచారం వ్యక్తం చేశారు. రైతులందరికి 2 లక్షల రుణాలను మాఫీ అయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని, అనేక మందికి 2 లక్షల రుణాలు నేటికి మాఫీ కాలేదన్నారు, ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి మెదక్ నియోజకవర్గానికి వస్తే రుణాలు మాఫీ కాని రైతులను పరిచయం చేస్తామని, రైతులు పడుతున్న అవస్థలను సిఎం, మంత్రులు ప్రత్యక్షంగా చూడొచ్చని మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు.

పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదు

-సిడిసి మాజీ చైర్మన్ సుభాష్‌రెడ్డి

చౌటకూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త: పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని సిడిసి మాజీ చైర్మన్ సుభాష్‌రెడ్డి అన్నారు. చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కృష్ణారెడ్డి సోమవారం పదవీ విరమణ చేశారు. విధి నిర్వాహణలో కృష్ణరెడ్డి విద్యార్థుల విద్యాభివృద్ధి అందించిన సేవలను వక్తలు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కృష్ణరెడ్డి దంపతులను అతిథులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మాణయ్య, టిపిటిఎఫ్ నాయకులు సుభాష్ బాబు, మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుల్ల సంగయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సిర్గాపూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని సుల్తానాబాద్ (నల్లవాగు) గ్రామానికి చెందిన గుల్ల ఎల్లయ్య ఇటీవల కానరాని లోకాలకు చేరిపోయినట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం ఎల్లయ్య నివాసినికి చేరుకుని మృతుడి కుమారుడు, బిఆర్‌ఎస్ కార్యకర్త గుల్ల సంగయ్యను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేవెంట మాజీ సర్పంచ్ నర్సింలు మాజీ ఉప సర్పంచ్ నాగభూషణం, గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు సేట్, మహేందర్‌గౌడ, మాజీ వార్డు సభ్యులు సురేందర్‌గౌడ్, గైని సాయిలు, చిల్లలా మాణిక్యవ్వ, హన్మదాస్, నాగయ్య, చిల్లలా బాలయ్య, ఉప్పరి లక్ష్మి, నర్కులా నర్సింలు, గైని రాములు, కొండా సాయిలు, దుర్గ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : నవీన్‌గుప్తా

శివ్వంపేట, డిసెంబరు 3(ప్రభాతవార్త) : కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని కాంగ్రెస్‌పార్టీ నేత పులిమామిడి నవీన్‌గుప్తా అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన షేక్ రహీం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన సయ్యద్ ఎజాస్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన గుమ్మడి కృష్ణ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రహ్లాచారి, నాయకులు రామచంద్రరావు, షేకలి, ఎత్తే శ్యామ్, జనార్ధన్, హరికృష్ణ, గఫూర్, అబ్బాస్ ఫెరోజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాఠశాల బస్సును ఢీకొన్న ఆటో

-ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

పాపన్నపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త: గూడ్స్ ఆటో టైరు పగిని ఎదురుగా వస్తున్న స్కూల్ బస్సును ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలకు గురైన సంఘటన మండల పరిధిలోని ఎల్లపూర్ వంతెనపై మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సంగన్న కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ పట్టణం నుంచి ప్రయివేటు పాఠశాలకు చెందిన బస్సు విద్యార్థులకు వారి వారి గ్రామాలకు చేర్చేందుకు ఎల్లాపూర్ వైపు వెళుతున్న క్రమంలో ఎల్లాపూర్ నుంచి మెదక్ వైపు వెళుతున్న గూడ్స్ ఆటో వంతెనై టైరు పగిలి ఎదురుగా వస్తున్న స్కూల్ బస్సును ఢీకొంది. ఆటోను తోలుతున్న డ్రైవర్ తీవ్ర గాయాలకు గురికాగా బస్సు త్రుటిలో పెను ప్రమాదం నుంచి తప్పుకోవడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. రోడ్డు ప్రమాదంతో బొద్మట్‌పల్లి-మెదక్ రహదారిపై రాకపోకలు ఆగిపోయాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ సంగన్న వివరించారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

చౌటకూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త: డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్ కథనం ప్రకారం...రేగోడ్ మండలం జగర్యాల గ్రామానికి చెందిన బేగరి లింగయ్య (40) లూనా(టిఎస్07 జీఆర్ 6792)పై సంగారెడ్డికి ప్రయాణిస్తున్నాడన్నారు. శివంపేట గ్రామ సమీపంలో సంగారెడ్డి-నాందేడ్ అకోలా 161వ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్‌పై లూనా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టిందన్నారు. ప్రమాదంలో లింగయ్య అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.